నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 17 జూన్ 2025 పేజీలు 12





### వ్యవసాయ శాస్త్రవేత్తలతో
# నేరుగా అన్నదాత సమావేశం

- రాష్ట్రంలోని 1.31 వేల రైతు వేదికలకు అనుసంధానం
- ప్రతి మంగళవారం శాస్త్రవేత్తలు, అన్నదాతల సమావేశం
- రైతు నేస్తం ప్రారంభం కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- ఆధునిక పద్ధతులను అన్నదాతకు అర్థమయ్యేల తెలపాలని అధికారులకు ఆదేశం




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (జూన్ 16): రైతులకు వంట మార్పిడిపై వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సూచించారు. సోమవారం నాడు రంగారెడ్డి జిల్లా పరిధిలోని రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఇతర ఉన్నత అధికారులతో కలిసి వర్చువల్ విధానం ద్వారా రైతు నేస్తం, రైతు భరోసా కార్యక్రమాలను ప్రారంభించారు. మిగతా 2లో

## రైతుల ఆశీర్వాదమే ప్రభుత్వానికి ఆధారం : సీఎం రేవంత్

- 'రైతు నేస్తం' వేదికపై 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ప్రకటన
- మూడుచింతలపల్లి రైతు వేదిక నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో... మేడ్చల్ కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్,16): రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన 'రైతు నేస్తం' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేస్తామంటూ కీలక ప్రకటన చేశారు.

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతా ధికారులు, రాష్ట్ర వ్యాప్తంగా రైతులు హాజర య్యారు. 1034 రైతు వేదికలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాగిన ఈ కార్యక్రమంలో, ఇప్పటివరకు మొత్తం 1600 వేదికల్లో ఈ సదుపాయం ఏర్పాటు చేసినట్లు సీఎం వెల్లడించారు.ఒక్క క్లిక్‌తో రైతుల ఖాతాల్లో నిధులు రైతుల బ్యాంకు ఖాతాల్లోకి ఆన్‌లైన్ ద్వారా నిధులను జమ చేశారు. "ఎమ్మెల్యేగా గెలవాలన్నా, ముఖ్యమంత్రిగా రావాలన్నా రైతుల ఆశీర్వాదం అవసరం. మిగతా 3లో

### ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా
# ప్రత్యేక దృష్టి సారించాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశం -ప్రజావాణికి 84 ఫిర్యాదులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 16): ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. మిగతా 3లో

## భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా

-సీఎం ప్రసంగాన్ని తిలకించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 16) ః తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి రాజేం ద్రనగర్ ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ప్రారం భించిన రైతునేస్తం కార్య క్రమాన్ని సోమవారం చేవెళ్ల రైతు వేదికలో చేవెళ్ల ఎమెల్యే కాలే యాదయ్య, ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ కృష్ణయ్య, రైతులు పాల్గొని సీఎం రైతుల కోసం చేపట్టిన కార్యక్రమాల ప్రసంగాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కృషి చేస్తుందని, రైతులందరు సంతోషంగా ఉండాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్షమన్నారు. ప్రభుత్వం రైతులందరికి రైతు భరోసా డబ్బులు వేయనుందన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా భూమున్న ప్రతి రైతుకు రైతు భరోసా వర్తిసుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, ఏడిఏ సురేష్‌బాబు, ఏఓ శంకర్‌లాల్, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతిక్రిష్ణారెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, నాయకులు మంగలి యాదగిరి, రైతులు తదితరులు ఉన్నారు.

# ఎరువులు అరకొరే?

- పూర్తి స్థాయిల్లో ఎరువులు అందక ఇబ్బందులు పడుతున్న రైతులు
- ఏటా ఇదే సమస్యలు తప్పడం లేదని రైతన్నల గోస
- పూర్తి స్థాయిలో ఎరువులు అందచేయాలని రైతుల వినతి



పెద్దేముల్ మండల తట్టెపల్లి పీఏసీఎస్ వద్ద ఎరువుల కోసం బారులు తీరిన రైతులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 16): మండలంలో పూర్తి స్థాయిల్లో ఎరువులు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మిగతా 3లో

# మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలపై డీఈవో సుశీందర్ రావు ఆగ్రహం

**- గ్రూపు రాజకీయాలు మాని పాఠశాలలో పిల్లలకు పాఠాలు చెప్పండి -ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి ఫలితాలు తగ్గడంపై ప్రిన్సిపల్ పై ఆగ్రహం -శంకర్పల్లిలోని ఆదర్శ పాఠశాల, బాలుర ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి -బడిబాట కార్యక్రమం నిర్వహించకపోవడంపై ఆగ్రహం -పిల్లల ఫలితాలపై దృష్టి సారించాలని సూచన**







శంకరపల్లి మేజర్ న్యూస్ (జూన్ 16)ఉపాధ్యాయులు రాజకీయాలు చేస్తూ పిల్లలకు పాఠాలు చెప్పడం మర్చిపోతున్నారని, ఇలాంటి పద్ధతిని మార్చుకోకపోతే తీవ్ర పరిమాణాలు తప్పవని జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు అన్నారు. సోమవారం రోజున ఆయన శంకరపల్లి లోని ఆదర్శ పాఠశాల మరియు బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడిబాట కార్యక్రమం నిర్వహిస్తుంటే, శంకర్పల్లిలో బడిబాట కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులతో ఆయన సమావేశం నిర్వహించారు. పదవ తరగతిలో ఆదర్శ పాఠశాలలో 94 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అసలు ఉపాధ్యాయులు పిల్లలకు పాఠాలు చెబుతున్నారా లేదా అని ప్రశ్నించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ పాఠశాలకు సమయానికి వచ్చి, అందుబాటులో ఉంటున్నారా లేదా అని ప్రిన్సిపల్ శోభారాణిని ప్రశ్నించారు. ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంతమంది జాయిన్ అయ్యారని అడగగా, 160 సీట్లకు గాను 45 మంది జాయిన్ అయ్యారని తెలుసుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే 160 సీట్లకు భర్తీ చేయాల్సిందిగా ప్రిన్సిపల్ను ఆదేశించారు. శంకర్పల్లి మండలంలో పలు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత తగ్గడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్వాడ గ్రామంలో పాఠశాలలో ఫలితాలు తగడంపై శంకర్పల్లి ఇన్చార్జ్ ఎంఈఓ అక్బర్ ను ప్రశ్నించారు. ఎంఈఓ ప్రధానోపాధ్యాయుడుగా ఉన్న జనవాడ పాఠశాలలో ఉత్తీర్ణత తగ్గడంపై ఎంఈఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పనితీరు మార్చుకోవాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో రైతు మృతి



నందిగామ, మేజర్ న్యూస్ ( జూన్ 16): నందిగామ మండలం నర్స ప్పగూడ గ్రామానికి చెందిన కాట్న నర్సింహ్మ (58) అనే రైతు సోమవారం ఉదయం తన వ్యవసాయపొలంలో బోర్ మోటార్ ఆన్ చేస్తుండగా స్టార్టర్ వద్ద ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతం సంభవించి మృతిచెందినట్లు మృతుడి భార్య కాట్న అమృత పోలీసులకు ఫిర్యాదు చేసిందని నందిగామ సి.ఐ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ప్రాథమిక విచారణ అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## రావిర్యాలలో నిరుపేదల సొంతింటి కల నెరవేరుతుంది

**ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:16): మండల పరిధిలోని రావిర్యల లో సోమవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో గ్రామానికి మంజూరైన 28. ఇళ్లకు ఈ రోజు భూమి పూజ లు చేశారు. అలాగే లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్, మండల యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షుడు సురేందర్, తాజోదిన్, ధీమా రమేశ్. మౌలానా, జాపర్, మరియు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ కార్యవర్గం నూతన అధ్యక్షుడు శివరామరెడ్డి




గండిపేట్ మేజర్ న్యూస్ జూన్ 16)బండ్లగూడా జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘ సర్వసభ్య సమావేశంఆదివారం 18వ వార్డు ధాత్రి కాలనీలో నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు సీనియర్ సిటిజన్లు పాల్గొని నూతన కార్యవర్గం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మారుబోయిన శివరామిరెడ్డి, సహాధ్యక్షుడుగా కొండ ఆనందరెడ్డి, ఉపాధ్యక్షులుగా నేమనంది రామలింగం, డా.ఉమ్మెంతల మహేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కొంపెల్ల కామేశ్వరరావు, సహ కార్యదర్శిగా లింగంపల్లి మల్లయ్య, కోశాధికారిగా మాతలి బెంజమిన్, సాంస్కృతిక కార్యదర్శులు గా సి నరసింహ నారాయణాచార్యులు, కె ప్రతాపరావు, ప్రజా సంబంధాల కార్యదర్శిగా తేరాల శంకర్, కార్యవర్గ సభ్యులు గా గోవర్ధన్ సింగ్, కాపు కృష్ణమూర్తి, కుందూరు జగన్నాథస్వామి, కిరుసేరి విజయకుమార్, కారింగుల చంద్రశేఖర్ లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాస్త్రవేత్తలతో నేరుగా అన్నదాత సమావేశం





**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం రైతులకు మరింత చేరువవుతుందని, రాష్ట్రంలోని 1 వెయ్యి 31 రైతు వేదికలను రైతు నేస్తం కార్యక్రమానికి అనుసంధానం చేయడం జరిగిందని, ఇందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి మంగళవారం రాష్ట్రంలోని రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు పంటల సాగులో అవసరమైన మెళకువలను అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులతో నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలు సమావేశమై వ్యవసాయంలో సాంకేతికత వినియోగంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. రైతుభరోసా పథకంలో భాగంగా రాష్ట్రంలోని 1 కోటి 49 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూములకు సంబంధించిన 70 లక్షల 11 వేల 984 మండి రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరుగుతుందని సీఎం తెలిపారు. అర్హులైన రైతులందరికీ ఒకేసారి రైతుభరోసా అందించడం జరుగుతుందని అన్నారు. రైతు సంక్షేమమే భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం

జరిగిందని, నిరుపేదలైన రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందించేందుకు వ్యవసాయ సాగులో సన్నరకం వడ్లకు మద్దతు ధరతోపాటు 500 రూపాయల బోనస్ చెల్లించి రైతులను ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. ఏడాది కాలంలో 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, రైతులు పండించిన సన్నరకం వడ్లు బియ్యంగా మారి నిరుపేదల కడుపు నింపుతున్నాయని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు అందిస్తున్నామని, అన్ని రంగాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నామని అన్నారు. 18 నెలల కాలంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతు భీమా, రైతు రుణమాఫీ, పంట కొనుగోలు, సన్నరకం వడ్లర్లకు బోనస్లలతో పాటు మొత్తంగా 1 లక్షా 1 వేయి 788 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. దాదాపు 21 వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, పామాయిల్ వంట సాగును ప్రోత్సహించడం జరుగుతుందని, వంటసాగులో సేంద్రియ వ్యవసాయాన్ని అమలు చేసి ఆరోగ్యకరమైన పంట దిగుబడితో ప్రజల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తూ అవసరమైన పనిముట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ సాంకేతిక నైపుణ్యాన్ని నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేయడం జరుగుతుందని, తద్వారా ఉచిత విద్యుత్ అందడంతో పాటు మహిళలకు అదనపు ఆదాయం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయంపై పూర్తి అవగాహన గలరైతులతో గ్రామాలలో సభలు నిర్వహించి రైతులకు మెళకువలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, వరితో పాటు లాభదాయకమైన వంటలు సాగు చేయడం, భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంటలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూభారతి నూతన ఆర్.ఓ. ఆర్. చట్టంలో రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామ గ్రామాన నెలకొన్న భూ సమస్యలను

పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60 వేల మంది నిరుద్యోగ యువతకు ఒకే ఏడాదిలో ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అన్ని రంగాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రైతులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతు భరోసా నిధులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఆర్డీవో వెంకట్ రెడ్డి, తహశీల్దార్ రవీంద్ర, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఓం నగర్ కాలనీ నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన గోకరి సురేష్ గౌడ్



గండిపేట్ మేజర్ న్యూస్ (జూన్ 16)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ వార్డు ఓం నగర్ కాలనీలో నూతన కమిటీ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 18వ వార్డు మాజీ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్ పాల్గొని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోకరి సురేష్ గౌడ్ మాట్లాడుతూ హోమ్ నగర్ కాలనీ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. అధ్యక్షుడు గా టి. శ్యాములు గౌడ్ , జనరల్ సెక్రెటరీగా నరసింహ, ట్రెజరర్ బాలాజీ నాయక్ , గెలుపొందడం జరిగింది అని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సుధాకర్, లక్ష్మణ్, ఆశీర్వాదం, విశ్వనాథ్, యాదయ్య ,జంగయ్య ,కిరణ్, శివశంకర్, పాండు, రామకృష్ణ, శైలేందర్ సింగ్ ,వీరయ్య, సమరసింహారెడ్డి, ఓదేలు, వినోద్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆశీర్వాదమే ప్రభుత్వానికి ఆధారం : సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి...

గత ప్రభుత్వాలు ఊహాజనితంగా వ్యవహరించాయి, కానీ మేము రైతులకు ఆచరణాత్మకంగా అండగా ఉన్నాం" అని సీఎం అన్నారు.

**గత ప్రభుత్వాలపై విమర్శలు**
**– వరి కొనుగోలుపై హామీ**

"వరిని వేస్తే ఉరి అని భయపెట్టిన ప్రభుత్వం ఒకటి, మేమైతే చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని స్పష్టంగా చెప్పాం. సన్న బియ్యం కోసం సన్న వడ్లు పండించమని ప్రోత్సహించాం. రూ.500 బోనస్ ప్రకటించి, 60 శాతం వడ్లు సన్న రకం పండేలా చేశాం" అని సీఎం వివరించారు.

తెలంగాణ వరి ఉత్పత్తిలో దేశంలో తొలి స్థానంలో ఉందని గర్వంగా పేర్కొన్నారు. "రైతుల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం – ఇది నాకు పెద్ద గౌరవం" అన్నారు.

**మేడ్చల్ జిల్లా రైతు వేదిక నుండి**
**కలెక్టర్ పాల్గొనడం విశేషం**

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా వ్యవసాయాధికారిణి చంద్రకళ, హార్టికల్చర్ అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.




రైతు వేదికలలో పాల్గొన్న రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

**రైతులకు స్వేచ్ఛ – భవిష్యత్తు బాగుండాలన్నదే ప్రభుత్వ సంకల్పం**

"రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది. 18 నెలల్లో రైతుల కోసం లక్ష కోట్ల రూపాయల ఖర్చు పెట్టాం. దేశంలో ఏ ప్రభుత్వం ఏడాదిలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయలేకపోయినా, మన ప్రభుత్వం చేసింది. ఇది ప్రజా ప్రభుత్వ శక్తి". సోలార్ పంపుసెట్లు, వాణిజ్య పంటలపై అవగాహన కల్పించేందుకు కలెక్టర్లకు ఈ వేదిక నుంచే సీఎస్‌ను ఆదేశించారు. "ఎవరు ఎంత ధర్నాలు చేసినా... పదేళ్లు మన ప్రభుత్వమే ఉంటుంది" అని సీఎం ధీమాగా పేర్కొన్నారు.

### ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా

# ప్రత్యేక దృష్టి సారించాలి



మొదటిపేజీ తరువాయి... సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా ఆదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలసి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సత్వర పరిష్కారానికి అధికారులకు కృషి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, బడిబాట, వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ పై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అదేవిధంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ చేసి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజావాణిలో (84) దరఖాస్తులు రాగా రెవెన్యూ సమస్యలతో పాటు వ్యవసాయ, భూముల సర్వే, పెన్షన్లు, ఆర్టీసీ, ఇండ్ల, రేషన్ కార్డు లు మంజూరి తదితర అంశాలపై విజ్ఞప్తులు వచ్చాయి.

# ఎరువులు అరకొరే ?



ఆర కోర ఎరువులు తీసుకెళుతున్న రైతులు

మొదటిపేజీ తరువాయి...

సుమారు మూడేళ్ల నుండి నానా ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని పలు గ్రామాల రైతులు మండి పడుతున్నారు. సోమవారం పెద్దేముల్ మండల తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు పలు గ్రామాల రైతులు ఎరువుల కోసం ఉదయం 9గంటల నుండే బారులు తీరారు. అధికారులు పట్టా పాస్‌బుక్‌కు మూడు నాలుగు సంచుల డీఏపీ, యూరియ ఎరువులు పంపిణి చేయడంతో ఏమి చేయాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఎకరాకు మూడు సంచుల డీఏపీ , ఆరు సంచుల యూరియ బస్తాలను అందచేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఎకరా చెరుకు పంటకు సుమారు ఐదునుండి ఆరు బస్తాల యూరియ అవసరం ఉంటే అధికారులు పట్టా పాస్‌బుక్‌కు మూడు సంచుల యూరియ అందచేస్తే ఏ పంటకు ఎంత వేయాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. సుమారు మూడు సంవత్సరాల నుండి యూరియ, డీఏపీ పూర్తి స్థాయిల్లో అందక మార్కెట్లో అధిక ధరలకు విక్రయాలు చేసి అప్పుల పాలవుతున్నామంటున్నారు. ఖరీఫ్ విత్తనాలు ప్రారంభం కాకముందే పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘంలో, తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘలో ఎరువులు స్టాక్ చేసి ఎందుకు అందచేయడంలేదని పలు గ్రామాల రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం పూర్తి స్థాయిల్లో ఎరువులు అందక , ఉన్న ఎరువులు కూడ ఆర కోర ఉండటంతో పంటలకు ఏమి వేయాలని అంటున్నారు. గత ప్రభుత్వంలో ఎరువులతో పాటు విత్తనాలను కూడ ప్రభుత్వం సబ్సిడీపై అందచేసేదని, ప్రస్తుత ప్రభుత్వంలో కనీసం పూర్తి స్థాయిల్లో ఎరువులు అందచేయక మార్కెట్లో అధిక ధరలకు విక్రయాలు చేయ వలసి వస్తుందని తట్టెపల్లి, నాగులపల్లి ఇందూరు, గాజీపూర్, పెద్దేముల్, మంబాపూర్, అడ్కిచెర్ల, బండమీదిపల్లితో పాటు పలు గ్రామాల రైతులు వాపోతున్నారు. తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకు ఇప్పటి వరకు సుమారు 50టన్నుల యూరియ, 30 టన్నుల డీఏపీ వచ్చిందని, ఇంక సుమారు 600 టన్నుల వరకు యూరియ, 40 టన్నుల వరకు డీఏపీ అవసరం ఉందని తట్టెపల్లి పీఏసీఎస్ సీఈఓ రాజమౌళి సోమవారం సూర్యతో తెలియచేశారు. ప్రతి నిత్యం ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘంలో ఆర కోర ఎరువులు రావడంతో ఎటు సరిపోవడం లేదని, ప్రభుత్వం రైతులకు కావలసిన స్టాక్‌ను అందచేయాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి పెద్దేముల్ మండలానికి అవసరం ఉన్నంత ఎరువులను అందచేయాలని మండల రైతులు కోరుతున్నారు.

### ఎరువులు అందేల చర్యలు తీసుకుంటున్నాం ...



ఎరువులు తక్కువ వచ్చిన ప్రతి రైతుకు రెండు మూడు బస్తాలు ఇచ్చి సరిచేస్తున్నాం. ఎకరాకు ఐదు నుండి ఆరు బస్తాల యూరియ, మూడు బస్తాల డీఏపీ ఇవ్వాలని రైతులు వత్తిడిలు చేస్తున్నారు. తట్టెపల్లి ప్రాతంలో రైతులు అధికంగా చెరుకు, పసుపు, పత్తి, కంది పంటలు అధికంగా సాగుచేస్తారు. ఇంక యూరియ సుమారు 600 టన్నులు, డీఏపీ సుమారు 40 టన్నుల వరకు అవసరం ఉంటుంది. తట్టెపల్లి బ్యాంకు పరిదిలోని ప్రతి రైతుకు అందేల చర్యలు తీసుకుంటున్నాం. చైర్మన్ లక్ష్మారెడ్డి, పాలక వర్గం సహకారంతో రైతులకు సేవలు అందిస్తున్నాం. **రాజమౌళి – పీఏసీఎస్ సీఈఓ తట్టెపల్లి**

### రైతులకు సకాలంలో ఎరువులు అందచేయాలి...



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో ఎరువులు అందచేయాలి. గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పంటలకు ఎరువులు వేయడం ఇదే అవకాశం, పంటలు ఎదిగే సమయంలో ఎరువులు వేయకపోతే దిగుబడి వచ్చే నమ్మకం లేదు. ఎకరాకు ఆరు బస్తాల యూరియ, నాలుగు బస్తాల డీఏపి పంపిణి చేయాలి. గతంలో అవసరం ఉన్నంత ఎరువులు అందుబాటుల్లో ఉండేది. ఈ సారి ఎరువులు కావలసినంత దొరకడం లేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఎరువులు అందుబాటుల్లో ఉంచాలి.

**సంగమేశ్వర్ రైతు బండమీదిపల్లి**

**బహిరంగ ప్రకటన**

ఇందు మూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ దొమ్మాటి శ్రీనివాసులు తండ్రి : డి. రాముడు, నివాసం: ఇంటి నెం. 10-2/59/1, రోడ్ నెం. 1, భరత్నగర్, రాంపల్లి, కీసర మండలము, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గారికి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, శామీర్పేట మండలము లక్ష్మాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని శ్రీ సూర్య నగర్ ఎంక్లేవ్ సర్వేనెంబర్ 158 లో ప్లాట్ నెంబర్ 47, వీస్తీర్ణం 300.0 గజాల స్థలము గలదు. దీనికి హద్దులు : ఉత్తరం: 30 ఫీట్ల రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 48, తూర్పు : 25 ఫీట్ల రోడ్డు, పడమర : ప్లాట్ నెం. 55, గలవు. ఇట్టి ప్లాటుకు సంబందించిన లింకు సేల్ డీడ్ దస్తావేజు నెం. 876/2016, సబ్ రిజిస్టర్ శామీర్పేట గలది రాంపల్లి నుండి నాగారం వైపు బైక్ పై వస్తుండగా ఆర్.టి.సి. కాలనీ లో తేది :12-06-2025 రోజున పోయినది. ఇతరులు ఎవరైన ఈ దస్తావేజు ద్వారా ఎలాంటి క్రయ విక్రయాలు జరిపినా చెల్లనేరదు. పై నంబర్ గల దస్తా వేజు దొరికినా, ఇట్టి స్థలముపై ఎవరికి ఎలాంటి ఆక్షేపనలు ఉన్నా ఈ క్రింది అడ్రస్కు 7 రోజులలో తెలుపగలరు. తరువాత వచ్చే ఆక్షేపనలు స్వీకరించబడవు.

ఇట్లు/- **యల్. నరేష్‌బాబు** అడ్వకేట్,
ఇంటి నెం. 4-70/16, ఈస్ట్ గాంధీనగర్,
నాగారం, కీసర మం॥, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా
ఫోన్: 9177558183, 9347025494.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

## కందుకూరులో నిర్వహించిన పథకాలపై అవగాహన కార్యక్రమం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 16): గడిచిన 11 సంవత్సరాలలో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎన్నో ప్రజా సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, మండల ఇంచార్జీ పోరెడ్డి నర్సింహరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, కడారి జంగయ్య యాదవ్,ఎల్మటి దేవేందర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మండల కేంద్రంలోని కంటరి రామ్‌రెడ్డి పంక్షన్‌హాల్లో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చే సిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ...కేంద్రం ఉజ్వల గ్యాస్, స్మశాన వాటికలు, రైతు బంధు,యూరియాపై ధరలు తగ్గింపు, ప్రధానమంత్రి భీమా యోజన, అవాస్ యోజన వంటి పథకాలను ప్రతి ఇంటికి అందుతున్నాయని,వీటిని ప్రజలకు వివరించవల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కలిసికట్టుగా ఉండి బీజేపీ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పందల శ్రీనివాస్ గౌడ్, సాధ మల్లారెడ్డి, జిట్టా రాజేందర్‌రెడ్డి ఎగ్గిడి సత్తయ్య, నల్లబోలు నర్సింహారెడ్డి, బాబురావు, పున్న భిక్షపతి, గౌర ప్రభాకర్, బక్క మల్లేష్, గౌర పర్వతాలు, కృష్ణారెడ్డి, అప్పన పాండు, కొంతం జంగారెడ్డి, సురసాని భూమిరెడ్డి,చిలుకల రఘునందన్, డిల్లీ అనిల్, నర్సింహ, నరేందర్ ముదిరాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మన తల్లిపేరుపై మొక్కనాటాలి : మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 16) ః ప్రతి ఒక్కరు మన తల్లిపేరుపై మొక్కనాటాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా సోమవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ వార్డులో బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాశ్ హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశ ప్రధాని నరేంద్రమోదీ మన తల్లి పేరుపై ఒక మొక్క నాటాలనే సంకల్పంతో తల్లికి వందనం కార్యక్రమ చేపట్టారన్నారు. ప్రతి ఒక్కరు తమ తల్లిపేరుపై ఒక మొక్క నాటి వాటిని సంరక్షించాలన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి బూత్‌లో ఈనెల 23న 50 మొక్కల చొప్పున నాటే కార్యక్రమం చేపట్టాడం జరిగిందన్నారు. మన తల్లి మనని పుట్టినప్పటి నుంచి ఎలా పెంచిందో అదేవిధంగా ప్రతి వ్యక్తి తన తల్లిపేరుపై మొక్క నాటి చెట్టు అయ్యేవరకు కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ నాయకులు డా. మల్లారి వైభవ్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఆంజనేయులుగౌడ్, శర్వలింగం, అడెల్ల శ్రీనివాస్, క్రిష్ణాగౌడ్, విఠలయ్య, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, మండల కన్వీనర్ పత్రి సత్యనారాయణ,



నాయకులు భుజంగరెడ్డి, మహేందర్, శ్రీకాంత్‌రెడ్డి, సంజీవరెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనివాస్, అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, చంద్రశేఖర్, వెంకటేశ్‌రెడ్డి, క్రిపమోహన్, జైసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే అప్పగించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్
- డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఆందోళన
- ఈ నెల 23న లబ్ధిదారులకు అప్పగిస్తాం : తహసీల్దార్ హామీ



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 16) : మండలంలోని లింగంపల్లి గేట్ వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనకు బీఆర్ఎస్ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ.. గ్రామసభలలో డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇండ్లు ఎందుకు అప్పగించడం లేదని ప్రశ్నించారు. రాజకీయ పబ్బం కోసం ఇళ్లు అప్పగించకుండా లబ్ధిదారులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించకుండా రాజకీయ జిమ్మిక్కులు చేస్తున్నారని ఆరోపించారు.

ఇండ్లు లేక నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి లబ్ధిదారులకు ఇండ్లను అప్పగించాలని, లేనిపక్షంలో తామే లబ్ధిదారులతో కలిసి ఇండ్లను ఆక్రమించుకుంటామని హెచ్చరించారు. అనంతరం విషయం తెలుసుకున్న తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లగా ఈ నెల 23న ఇండ్లను అప్పగిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రావుల



జంగయ్య, జిల్లా నాయకులు కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, ఏర్పుల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు నాగిళ్ల శ్యామ్ సుందర్, మార బుగ్గరాములు, బీఆర్ఎస్ నాయకులు పరమేష్, మహేందర్ యాదవ్, కరుణాకర్ రెడ్డి, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు పల్లాటి సుధాకర్, నాయకులు రాయికంటి జంగయ్య, లింగం యాదవ్, మంగళారం శంకర్, నల్ల నర్సింహ, మంగళారం కిషన్, నాగరాజు, పల్లాటి కుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాసం బోనాలకు సర్వం సిద్ధం చేయాలి



మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 16)ః మణికొండ మున్సిపల్‌లోని 13వ వార్డులోని పోచమ్మ టెంపుల్ అమ్మవారిని మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆషాఢ మాసం బోనాల పండుగ రాబోతున్న సందర్భంగా నరేందర్‌రెడ్డి గుడికి రంగులు వేయుటకు 2లక్షల రూపాయల చెక్కును పెయింటర్ బ్రహ్మయ్యకు అందజే సి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ కాలనీ అధ్యక్షులు ఎం.రాఘవరెడ్డి, బి.రవికాంత్‌రెడ్డి, డి. శివకుమార్, బి.రాములు తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేటలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 16): కేశంపేట మండల కేంద్రంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు సోమవారం రజకసంఘం నాయకులు మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాలశ్రావణ్‌రెడ్డి, సంఘం నాయకులు ఐలమ్మ పెత్తందారి వ్యవస్థపై చేసిన పోరాటాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ వీరేష్, ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్, నాయకులు జగదీశ్వర్, శ్రావణ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, రూప్లానాయక్, కరుణాకర్‌రెడ్డి, రజకసంఘం నాయకులు పాల్గొన్నారు.

# శ్లోక పేరుతో జరిగే దోపిడిని అరికట్టాలి

- ఏబీవీపీ నాయకుడు శ్రీరామ్
- తుక్కుగూడలోని శ్లోక పాఠశాల ముందు ఏబీవీపీ ధర్నా



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (జూన్16): శ్లోక పేరుతో జరిగే దోపిడిని అరికట్టాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందడి శ్రీరామ్ అన్నారు. సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో శ్లోక పాఠశాల ముందు ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. విద్యను వ్యాపారంగా మార్చి పేద విద్యార్థుల తల్లిదండ్రులను మాయ మాటలతో అడ్మిషన్లు చేస్తున్న శ్లోక పాఠశాల పై చర్యలు తీసుకోవాలని, డొనేషన్లు, అడ్మిషన్ ఫీజులు వసులు చేస్తూ సిబిఎస్ఈ,ఐసిఎస్ఈ పేరుతో మోసం చేస్తున్నారని తెలిపారు. ఓపెనింగ్ పర్మిషన్ ఉందని చెప్పున్న యాజమన్యం సిబిఎస్ఈ,ఐసిఎస్ఈ పేరుతో మొదటి సంవత్సరం ఒక్కో విద్యార్థికి లక్షకు పైగా ఫీజులు పెట్టి బ్రాండ్ పేరుతో తో ప్రకటనలు చేసి పెద్ద పెద్ద హోర్డింగులతో వ్యాపారం కొనసాగిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. సేవా దృక్పథంతో నడవాల్సిన పాఠశాల విద్యను వ్యాపారం చేస్తున్నాయన్నారు. యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ దొంతగోని శివ కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుణవంత్,జగదీష్,జిల్లా హాస్టల్స్ కన్వీనర్ జ్యోతి ప్రసాద్, నగర కార్యదర్శి ఢిల్లీ భాను, నాయకులు వెంకటరమణ, కార్తీక్, శ్రీకాంత్ సయ్యద్. పవన్, వంశీ, త్రిషల్, సిద్దార్థ్, తదితరులు పాల్గొన్నారు.

# తండాల సమస్యలపై ఈటల దృష్టి



కాలనీలలో కలియ తిరిగి సమస్యలు తెలుసు కుంటున్న ఎంపీ

▸▸ రోడ్లు లేవూ లైట్లు లేవు... మురికినీళ్లతో పంటల నాశనం
▸▸ త్వరలో సమస్యల పరిష్కారం : హామీ ఇచ్చిన ఎంపీ ఈటల రాజేందర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్,16):** నగరానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ మేడ్చల్ మున్సిపాలిటీలో విలీనం చేసిన రావల్కోల్ తండా, సైదోని గడ్డ తండాల్లో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉంది. రహదారి లైటింగ్ లేకపోవడం, మురికినీటి కాలువలపై స్పందిస్తూ ఎంపీ ఈటల రాజేందర్ స్వయంగా తండాల పరిస్థితిని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాలు, డ్రైనేజ్ పరిస్థితులపై స్థానికులతో మాట్లాడిన ఎంపీకి, "అనేక సంవత్సరాలుగా మురికినీళ్లు పొలాల మీదకు పోతున్నాయి. దుర్గంధం వల్ల కోత కాలంలో మిషన్లు రావడం లేదు" అంటూ రైతులు వేదన వ్యక్తం చేశారు. తండాల లోపలికి రోడ్లు లేవు, రాత్రివేళ రహదారుల్లో వెలుతురు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు వివరించారు. "మీరు గెలిపించిన ఎంపీగా ఈ సమస్యలు అతి త్వరలో పరిష్కరిస్తానని మాట ఇస్తున్నాను" అంటూ ఈటల గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఆపై మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంపీ విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న సమస్యలపై సమాచారం పొందారు. ఈ సందర్భన కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

## యాంకి గ్రామం విద్యార్థుల చేత అక్షర అభ్యాసం



**దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 16):** మండల పరిధిలో ని యాంకి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు రాములు. ఉపాధ్యాయుడు కృష్ణయ్య ఆధ్వర్యంలో విద్యార్థుల చేత సామూహిక అక్షర అభాస కార్యక్రమం నిర్వహించరు. ముందుగా సావిత్రి బాయ్ పూలే చిత్రపటానికి పువ్వుల మాల వేశారు. విద్యార్థుల చేత పలక పై అక్షరాలు దిద్దించారు. తదనంతరం గ్రామ పెద్దల చేత విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. అశోక్ కుమార్, అంగన్వాడీ టీచర్ ఎం. అరుణమ్మ, పి. మాల్ రెడ్డి, ఏ. మాణిక్యప్ప, ఎస్. శివ కుమార్, కళాకారుడు ఎస్. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చెల్లాపూర్ గ్రామంలో సామూహిక అక్షర అభ్యాసం

**దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 16):**
మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో అంగన్వాడీ సెంటర్- 2లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థుల చేత సామూహిక అక్షర అభ్యసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమ్రే నాయక్ అంగన్వాడీ టీచర్ అంబికా తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు



**కొడంగల్, మేజర్న్యూస్(జూన్16):** అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తుందని టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందారం ప్రశాంత్ అన్నారు. సోమవారం కొడంగల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్లు అందించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇల్లు లేని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో సొంతింటి కల సాకారం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ మునీర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు పంపిణి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 16):** పెద్దేముల్ మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నాయకులు, అధికారులు గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద ప్రొసిడింగ్లను పంపిణి చేశారు. పెద్దేముల్ మండల కేంద్రంలో 39 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజురయ్యాయని పెద్దేముల్ గ్రామ పంచాయతి కార్యదర్శి లాలప్ప తెలియచేశారు. ఇందిరమ్మ ప్రొసిడింగ్ల పంపిణి కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్రెడ్డి, టీపీసీసీ మైనార్టీ డిపార్ట్ మెంట్ రాష్ట్ర కన్వీనర్ రియాజ్, ఇందిరమ్మ కమిటి సభ్యులు శోభరాని, విద్యాసాగర్, షబీర్, మాజీ సర్పంచ్ ఎర్ర బాలప్ప, పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ కోహీర్ రవిశంకర్, ఆనందచారీ, ఎగ్బాల్ బ్యాగరి మల్లెశం, కోళ్ల పెంటప్ప, గోపాల్, పడగల్ల రాజు, కారోబార్ నర్సిరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజురు చేయడం జరుగుతుందన్నారు. మొదటి విడుతతో పాటు రెండు, మూడు విడుతలుగా ఇందిరమ్మ ఇండ్లు మంజురైతాయని పలువురు తెలియచేశారు. మంజురైన ఇండ్లు త్వరల్లో పూర్తి చేయాలని కోరారు. ఇండ్లు లేని నిరుపేవలకు ఇందిరమ్మ ఇండ్లు అందచేయడం జరుగుతుందన్నారు.



పెద్దేముల్ మండల కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు సర్టీఫీకట్లు పంపిణి చేస్తున్న నాయకులు

## లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు పంపిణీ



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 16): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని నర్సాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ హేమలత నర్సింలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కురువ నాగప్ప, నర్సింలు ఆధ్వర్యంలో సోమవారం ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్లు అందించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

▸▸ నిర్మించిన వారి ఖాతల్లో డబ్బులు జమచేయడం జరుగుతుంది ▸▸ హౌజింగ్ డీఈఈ కలీం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 16):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పునులు వేగవంతం చేయాలని హౌజింగ్ డీఈఈ సలీం అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల మంబాపూర్ , కందనెల్లి, చైతన్యనగర్ గ్రామాలల్లో ఇందిరమ్మ ఇండ్ల పనులను ఆయన పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పలు సూచనలు, సలహాలు అందచేశారు. మంజురైన ఇందిరమ్మ ఇండ్లను త్వరల్లో పూర్తి చేస్తే ప్రభుత్వం కూడ త్వరల్లో బిల్లులు అందచేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు వచ్చినట్లు డీఈఈ తెలియచేశారు. నిర్మాణం పనులు చేపట్టిన వారికి వారి ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ పరంగా నిధుల మంజురుల్లో ఏలాంటి జాప్యం జరుగడం లేదని చెప్పారు. లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణం పనులు పూర్తి చేయడం ఆలస్యం అని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లకు నిధుల మంజురుల్లో ఏలాంటి అవక తవకలు జరుగడం లేదన్నారు. ఏ మైన అవక వతకలు జరిగితే తమ దృష్టికి తీసుకరావాలన్నారు.ఇంటి నిర్మాణం మొత్తం 600ల స్కైర్ పీట్లకంటే ఎక్కువ, 400 స్కైర్ పీట్లకంటే తక్కువ విస్తీర్ణంలో నిర్మించరాదని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ ఏఈఈ అబ్దుల్ రహీం, పంచాయతి కార్యదర్శి సంజీవ్కుమార్, మంబాపూర్ కాంగ్రెస్ నాయకులు మైపూస్తో పాటు తదితరులు పాల్గొన్నారు.



పెద్దేముల్ మండల మంబాపూర్లో ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలిస్తున్న డీఈఈ కలీం

# వికసిత భారత్ సంకల్ప సభలో పాల్గొన్న అందెల శ్రీరాములు

## సేవ,సుపరిపాలన,పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రయాణం - అందెల





బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 16): భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం 11 సంవత్సరాల పూర్తి చేసుకున్న నేపథ్యంలో వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్-2 బిజెపి అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో వికసిత భారత్ సంకల్ప సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... 2014సం..లోనుండి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం 11 ఏళ్లలో భారత దేశ దశ, దిశా మార్చిందని.. భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని..సేవ, సుపరిపాలన పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని కొనియాడారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడోసారి మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆయన తెలిపారు. ప్రజా ఆశీస్సులతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా నిలవాలని, దానికి సంబంధించిన కార్యచరణ సిద్ధం చేస్తున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ప్రజావ్యతిరేకత ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వపు అబద్ధపు మాటలు, మోసపూరిత హామీలతో ప్రజలందరినీ కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని అయిపోయిందని రాబోయే రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి,కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీటర్ దడిగ శంకర్, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, గడ్డం లక్ష్మారెడ్డి, గౌర రమాదేవి శ్రీనివాస్, బంగారు అనిత ప్రభాకర్, రామోజీ అమితా శ్రీశైలం చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తర్రే మల్లేష్ యాదవ్, వివిధ మోర్చాలా నాయకులు, బిజెపి శక్తి కేంద్ర ఇన్చార్జులు మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఎదిర రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం విజయవంతం



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:16): మండల కేంద్రము లో. ఎది ర లో. ఎలికి చేర్ల లో ఘనంగా రైతు వేదిక లో రైతు నేస్తం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారు లు తహశీల్దార్ జగదీశ్వర్. మండల వ్యసాయాధికారి రాజేందర్ రెడ్డి. శోనిశ్రీ. తాలూకా బి సి సెల్ అధ్యక్షులు చెంద్రశేకర్. మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి. మండల వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్. ఎస్ సి సెల్ అధ్యక్షులు రవి కుమార్. చందు నాయక్. వెంకట్ రాములు. మాజీ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి. మైనార్టీ సెల్ అధ్యక్షుడు హజరుదిన్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ద్వారా రైతులకు మేలు - సీఎం రేవంత్ రెడ్డి

- రైతులతో కలసి గ్రామాలలో ర్యాలీలో పాల్గొన్న తహసిల్దార్ సురేందర్ - మహాలింగాపురంలో సీఎం వీడియో కాన్ఫరెన్స్ %శ్రీశీ% పాల్గొన్న రైతులు







శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూన్ 16) రైతు భరోసా ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని బియ్యం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున మహాలింగాపురం గ్రామంలో రైతులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ తో పాటు కొత్తగా రుణాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. రైతులను రాజులుగా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. వానకాల సీజన్ ప్రారంభమైనందున రైతులకు పెట్టుబడి సాయంగా తమ ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరిగిందని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం ఎలాంటి ఇబ్బందులు పడకుండా సకాలంలో ఎరువులు విత్తనాలు అందించడం జరిగిందని అన్నారు. మహాలింగాపురం, పరవేద గ్రామంలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా తాసిల్దార్ సురేందర్, వ్యవసాయ అధికారి సురేష్ బాబు, ఏఈఓ లు రైతులతో కలిసి పలు వీధుల్లో ర్యాలీలో పాల్గొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులను సంప్రదిస్తే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని తాసిల్దార్ సురేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ను ప్రారంభించిన అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 16):బాలాపూర్ లో కుమ్మరి సుధాకర్ వాటర్ ప్యూరిఫైయర్ ప్లాంట్ ను సోమవారం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టిపిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ. బోర్ నీటిని ప్యూరిఫైయర్ ద్వారా శుద్ధి చేసి, సరైన రీతిలో ప్రజలకు ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వి ప్రభాకర్ రెడ్డి, పి సుదర్శన్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి జంగయ్య, టి సుధాకర్ రెడ్డి, శ్రీశైలం, మహిపాల్ రెడ్డి, నరహరి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలకు నెట్ సౌకర్యం కల్పించనున్న వైబ్ టెలికాం సంస్థ

## ఇంటర్నెట్ నిర్వహకులు నారాయణ, దామోదర్కు సీఐ అభినందన



చేవెళ్ల,మేజర్న్యూస్(జూన్ 16) : చేవెళ్ల మున్సి పాలిటీ తోపాటు మం డలంలోని అన్ని గ్రామాల్లో దాతల సహకారంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సీసీ కెమెరాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని చేవెళ్ల వైబ్ టెలికాం ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ (వెంకటేశ్వర సినిమా థియేటర్ ) నిర్వహకులు నారాయణ, దామోదర్ను చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ కోరడంతో వెంటనే వారు స్పందించారు. మున్సిపాలిటీతో పాటు మండలంలో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలకు కేబుల్ వైర్తోపాటు ఇంటర్నెట్ సౌకర్యం ఉచితంగా కల్పిస్తామని హామీ ఇచ్చారు. దామోదర్ సీఐ భూపాల్ శ్రీధర్తో పాటు పలువురు అభినందించారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

-గ్రామాల్లో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



చేవెళ్ల, మేజర్న్యూస్ (జూన్ 5) : భూసమస్యల పరిష్కారం కోసం గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డులో తహసీల్దార్ కృష్ణయ్య, మల్కాపూర్ వార్డులో నాయబ్ తహసీల్దార్ ఎన్.రాజేంద్ర ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. దేవునిఎర్రవల్లిలో 36ఫిర్యాదులు, మల్కాపూర్లో 30 ఫిర్యాలు వచ్చాయని తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, భూసమస్యలున్న రైతులు రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదులు అందిస్తే పరిష్కరిస్తామన్నారు. ఈసదస్సుల్లో రాష్ట్ర పొల్యూషన కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ ఎన్ను జంగారెడ్డి, నాయకులు సామ క్రిష్ణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

# పెద్ద ఎలికిచెర్లలో ట్రాక్టర్‌తో పెద్ద ఎత్తున ఊరేగింపుతో రైతన్నలు

- రైతు బరోసా నిధులు విడుదల
- కేవలం 9. రోజుల్లోనే ప్రతి రైతు కాతలో జమ
- హర్షం వ్యక్తం చేస్తున్నా రైతులు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:16): మండల పరిధిలోని పెద్ద ఎలికిచేర్ల లో సోమవారం నాడు రైతు వేదిక లో రైతు నేస్తం కార్యక్రమం లో బాగంగా ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో జరిగింది. రాజు మాట్లాడుతూ సాగు చేసిన ప్రతి ఎకరాకు రైతు బరోసా నిధులు విడుదల అయాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్. ఏ ఓ రాజేందర్ రెడ్డి. ఏ ఈ ఓ రవీందర్. సునీత. మాజీ ఎం పి టి సి మంగమ్మ. వెంకట్ రాములు. మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి. బోయ రామచంద్రయ్య. నరేందర్ నాయక్. శ్రీను. బాషిధ్. అజీమ్. కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# బడి బస్సులు భద్రమేనా...

▶▶ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులు ▶▶ ఫిట్నెస్ లేకున్నా రోడ్లపైకి వాహనాలు ▶▶ నామమాత్రంగా రక్షణ చర్యలు

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్ 16) :** విద్యాసంస్థల బస్సుల్లో యాజమాన్యాలు విద్యార్థుల భద్రతను గాలికొదిలేస్తున్నాయి. ఫిటెనెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థినీ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుండగా, ఆ లోపే విద్యాసంస్థల బస్సుల ఫిట్నెస్ ప్రక్రియ పూర్తి చేసుకోవలసి ఉంది. కానీ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఆర్టీఏ అధికారులను స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు భారీగా వినిపిస్తున్నాయి.



**గ్రిల్స్ తప్పనిసరి.. :**
బస్సుల్లో ప్రయాణించే విద్యార్థుల భద్రత కోసం బస్సుకు మూడు వైపులా తప్పనిసరిగా ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయాలనే నిబంధన ఉంది. ముఖ్యంగా పాఠశాలల బస్సుల్లో ప్రయాణించేది చిన్న పిల్లలు కావడంతో బస్సు కదిలేటప్పుడు కిటికీల నుంచి చేతులు బయటకు చాచకుండా గ్రిల్స్ ఏర్పాటు చేయాలి. గ్రిల్స్ లేని కారణంగా ప్రయాణ సమయంలో విద్యార్థులు చేతులు బయట పెట్టిన పక్షంలో ఇతర వాహనాల ద్వారా ప్రమాదం జరిగే అవకాశం ఎంతైనా ఉంది.

**ప్రథమ చికిత్స డబ్బాలో కానరాని పరికరాలు..:**
విద్యాసంస్థల బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఏర్పాటు చేస్తున్నప్పటికీ అందులో ప్రథమ చికిత్సకు సంబంధించి ఎలాంటి పరికరాలు ఉండటం లేదని తెలుస్తోంది. ఫస్ట్ ఎయిడ్ బాక్సుల్లో తప్పనిసరిగా కాటన్, అయోడిన్, స్పిరిట్ బాటిల్, బ్యాండేజ్ ఉండాలనే నిబంధన ఉంది. బస్సుల్లో తదితర వస్తువులు ఉన్న ప్పటికీ అవికాలం చెల్లి ఉండటం గమనార్హం. చిన్నచిన్న ప్రమాదాలు జరిగినప్పుడు విద్యార్థులకు ప్రథమ చికిత్స అందించేందుకు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఉపయోగపడతాయి. వీటితో పాటు విద్యార్థులు బ్యాగులు పెట్టుకునేందుకుప్రత్యేక ఏర్పాట్లు ఉండాలి. డ్రైవరుకు సంబంధించిన పూర్తి వివరాలు, ఫోటో పేరు, సెల్ నంబర్ విధిగా ప్రదర్శించాలనే నిబంధన ఉంది.

**ఊసేలేని డ్రైవర్ల మెడికల్ సర్టిఫికెట్లు...:**
పాఠశాల బస్సుల్లో పనిచేసే డ్రైవర్లకు రెండు సంవత్సరాలకు ఒకసారి వైద్య చికిత్సలు చేయించి మెడికల్ సర్టిఫికెట్ అందుబాటులో ఉంచాలి. కాని ఈ విషయమై యాజమాన్యాలు దృష్టి సారించడంలేదని సమాచారం. డ్రైవర్ పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు యాజమాన్యాలు ధ్రువీకరించుకోవాల్సిన అవసరం ఉంటుంది. అలాగే హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి ఐదు సంవత్సరాల అనుభవం ఉన్న వారినే డ్రైవర్లుగా నియమించుకోవాలనే నిబంధన కూడా ఉంది. లైట్లు, హ్యాండ్ బ్రేక్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సులు, పసుపుపచ్చ రంగు కలిగి ఉండాలి.

# ప్రధాని నరేంద్ర మోడీ 11ఏళ్ళ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి - నానావత్ భిక్కునాయక్



ఘట్‌కేసర్ రూ రల్, మెజర్ న్యూస్(జూన్ 16) : ప్రధా నమంత్రి నరేం ద్ర మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని గిరిజన మోర్చా జాతీ య అధ్యక్షుడు నానావత్ భిక్కు నాయక్ అన్నారు. పోచారం మున్సిపాలిటీలో సోమవారం మున్సిపాలిటీ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, ఇన్ చార్జీ రాసాల నర్సింగ్ రావ్‌ల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ విజయ వంతమైన 11ఏళ్ళ పాలనలో చేపట్టిన అభివృద్ధి పథకాలపై ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈ 11 ఏళ్ల మోడీ పరిపాలనలో 500 సంవత్సరాల కళ రామ మందిరం నిర్మాణం, జమ్ము కాశ్మీర్ లోని ఆర్టికల్ 370 రద్దు,వక్ఫ్ బోర్డు సవరణలు, త్రిబుల్ తలాక్, ప్రపంచంలో నే ఆర్థికంగా 10 స్థానం నుంచి 4వ స్థానానికి తీసుకురావడం అసాధ్యాలను సుసాధ్యం చేసే దమ్మున్న నాయకుడు మన మోడీ అన్నారు. అలాగే గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీ లకు నిధులు, స్ట్రీట్ లైట్లు, ఎన్ఆర్ జిఎస్ ద్వారా రోడ్లు, రేషన్ షాపులలో ప్రజలకు సన్న బియ్యం, గ్రామాలలో స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ఇలా ప్రజలకు ఉపయో గపడే పథకాలు ఎన్నో తీసుక వచ్చారని తెలిపారు. పథకాలపై ప్రజలలో విస్తృ తంగా అవగాణ కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. అంతే కాకుండా రచ్చబండ కార్యక్రమంలో భాగంగా మోడీ 11ఏళ్ళ పాలన కరపత్రాన్ని ఆవిష్కరి ంచి, వాటిని ఇంటి ఇంటికి అందించి మోడీ పాలన గురించి వివరించా రు. ఈ కార్యక్రమంలో నాయకులు గొంగళ్ళ బాలేశ్ కురుమ, కళ్యాణ్ నాయక్, రాజా రమేష్, శివ నాయక్, గుండె నరేష్, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు వరికుప్పల యాదగిరి, జి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కోన మల్లేష్, సాయి రాజ్ నాయక్, కార్యదర్శి గంజి వంశీ కుమార్, రవి శంకర్, మీడియా కన్వీనర్ అనిల్‌కు మార్, శ్రీనివాస్ రెడ్డి, కవిత, విజయ, రాధ,శివ సాయి,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సవిత్ర ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్‌లో ఉద్యోగ అవకాశాలు

### జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 16)ః**
శ్రీ సవిత్ర ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ (ఇండియా) ప్రవేట్ లిమిటెడ్ హైదరాబాద్ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ ఒక ప్రకటన తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు జూన్ 18 బుధవారం ఉదయము 10:30 గంటలకు జాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీ సవిత్ర ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లో సుమారు "05" మార్కెటింగ్ మేనేజర్ , "20"ఎగ్జిక్యూటివ్స్ పోస్టులు ఉన్నాయని వీటికి కనీస వయస్సు 18 నుంచి 30 సంవత్సరం లోపు నిరుద్యోగ యువతీ యువకులు అందరూ అర్హులని ఆయన తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి ఇంటర్/డిగ్రీ/పీజీ విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యోగాలు కూకట్ పల్లి, హైదరాబాద్ లో ఉన్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికీ నేరుగా ఉద్యోగం కల్పించ బడును అని ఆయన అన్నారు ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 96760 47444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.



# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి



రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న రెవెన్యూ సిబ్బంది

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 16):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ చట్టంతో భూ సమస్యల కు శాశ్వత పరిష్కారం లభించనుందని, భూ సమస్యలు ఉన్న రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కుల్కచర్ల తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి సూచించారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని బొంరెడ్డి పల్లీ గ్రామ పంచాయతీలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులో తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ కాజా, రవీందర్ చారి, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..

### కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్



ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేసి ప్రారంభిస్తున్న వెంకటయ్య గౌడ్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 16):** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ పేర్కొన్నారు. సోమవారం కుల్కచర్ల మండలం పరిధిలోని తిరుమలాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందిస్తామని మాటల్లో చెప్పారు కానీ చేతల్లో నిరూపించలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి సొంతింటి కలను నెరవేర్చేందుకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

### మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్



న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తున్న మండల వైద్యాధికారి

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 16):** పౌష్టికా ఆహారంతో క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకుంటారని కుల్కచర్ల మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పోషకాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్షయ వ్యాధిగ్రస్తులు ప్రతీ రోజు చికిత్సతో పాటుగా ఈ అదనపు పోషకాహార కిట్టును వినియోగించుకుని వ్యాధి నుంచి తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షయ వ్యాధిగ్రస్తుల బ్యాంకు ఖాతాలో ప్రతీనెల వెయ్యి రూపాయలు జమ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ హకీంపేట్ శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది స్వరూప రాణి, విజయలక్ష్మి, రాజు నాయక్, వెంకటయ్య, సుజాత, శిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను గౌరవించాలి



జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 16): తమ పిల్లలను వదిలేసి మీకు చదువు చెప్పడానికి వచ్చే ఉపాధ్యాయులను, మీ తల్లి తండ్రులను గౌరవించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు, వికారాబాద్ నందు నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఎల్ఐపి కార్యక్రమాల నిర్వహణ గురించి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజల్వన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మీకు చదువు చెప్పే ఉపాధ్యాయు లను గౌరవించాలని, సమాజం లో ఉజ్వల భవిష్యత్తు ఏర్పాడాలంటే విద్యార్థులు అందరు బాగా చదువుకొని ఉన్నత లక్ష్యలను చేరుకోవాలని సూచించారు. ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఎల్ఐసి కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని అంతేకాక ఈ కార్యక్రమాల వల్ల విద్యార్థులలో తగిన సామర్థ్యాలు పెంపొందించడానికి కార్యక్రమం ఎంతో సహకరిస్తుందని వివరించారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన ఆశయాలను మరియు ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆ దిశగా విద్యార్థులందరూ కృషి చేయాలని బాగా చదవాలని సూచించారు.. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ను తిలకించిన కలెక్టర్ స్పందించి తమ చిన్న నాటి ఉపాధ్యాయురాలు తార బాయిరిని గుర్తు చేసుకున్నారు. ఆమె చదువు చెప్పడం వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నానని చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈ సంవత్సరం 10వ తరగతిలో విద్యార్థులు బాగా చదివి 100 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాదించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్స్ మరియు నోట్ బుక్స్ విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటుచేసిన టిఎల్ఎం స్టాల్స్ ను సందర్శించి ఆ సామాగ్రి తయారుచేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రేణుక దేవి మండల విద్యాధికారి బాబు సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, ఎస్ ఎం సి చైర్మన్ విజయలక్ష్మి, వీరేశం రామ్ మస్తా, ఇఝనీ రజనికుమారి, ఉపాధ్యాయ బృందం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# నూతన మంత్రి శ్రీహరిని కలిసిన ఎమ్మెల్యే

## మంత్రికి శుభాకాంక్షలు చెప్పిన బుయ్యని



మంత్రిని కలిసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

తాండూరు,మేజర్ న్యూస్ (జూన్ 16):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో నూతనంగా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరి ని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సోమవారం నాడు కలిశారు. శ్రీహరి మంత్రి గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెంట పలువురు నేతలు వెళ్లి మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరిని ఘనంగా సన్మానించారు.

# ఫోన్ ఇవ్వనందుకు ఆత్మహత్య చేసుకున్న బాలుడు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 16):తన తండ్రి మొబైల్ ఫోన్ ఇవ్వనందుకు 14 ఏళ్ల బాలుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలాపూర్ ఇన్స్పెక్టర్ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్, మహమ్మద్ కాలనీ ఎర్రకుంటలో నివాసముంటున్న షేక్ నిస్సార్ అహ్మద్, వృత్తి రీత్యా ఆటో డ్రైవర్. అతనికి ముగ్గురు కుమారులు ఉన్నారు. అతని చిన్న కుమారుడు అయాన్ అహ్మద్ (14) ఆరవ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 15న రాత్రి 9 గంటల ప్రాంతంలో భోజనం చేస్తున్న సమయంలో అతని చిన్న కుమారుడు తన తండ్రిని మొబైల్ ఫోన్ అడిగాడు. కానీ అతని తండ్రి అతనికి ఫోన్ ఇవ్వకుండా మందలించాడు. దీంతో ఆయాన్ తన గదిలోకి వెళ్లి, ఇంటి పైకప్పు ఇనుప స్తంభానికి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే అతని కుటుంబ సభ్యులు తలుపులు పగలగొట్టి, అయాన్ అహ్మద్ ను ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ మేరకు బాలాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం : కలెక్టర్ మను చౌదరి ఆదేశం



ప్రజా వాణిలో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 16):** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో ప్రజల నుండి అందిన ప్రతి దరఖాస్తును తక్షణమే సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి మొత్తం 86 దరఖాస్తులు స్వీకరిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. "ప్రజలు ఎంతో వ్యయప్రయాసల కోర్చుకొని, సమస్యల పరిష్కారానికై మనను ఆశ్రయిస్తున్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టు కోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. అందుకే ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించాలి. తిరస్కరించే దరఖాస్తులకు సరైన కారణాలు వెల్లడించి, దరఖాస్తుదారులకు వివరంగా తెలియజేయాలి" అని తెలిపారు.అలాగే, స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో తక్షణమే నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల వినటులపై..అధికారులను ఉద్దేశించి మాట్లాతున్న కలెక్టర్ మను చౌదరి

# మంచినీటి సమస్యను పరిష్కరించండి

## : మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి



**గండిపేట్ మేజర్ న్యూస్(జూన్ 16)** బండ్లగూడ జాగీర్ మున్సిపాల్ కార్పొరేషన్ పరిధిలోని 1 వార్డు ఇందిరానగర్ వీకర్ సెక్షన్ కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్ మేనేజర్ ను కోరిన మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి. సోమవారం ఆయన ఇందిరా నగర్ కాలనీ లో పర్యటించి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు తెలపడంతో. వెంటనే జలమండలి కార్యాలయానికి ఆయన స్వయంగా వెళ్లి మేనేజర్ కు సమస్యను వివరించారు . నీటి కనెక్షన్ లేని వారికి కనెక్షన్ ఇప్పించి అందరికి సమానంగా నీరు అందే విధంగా జంక్షన్ వాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. స్పందించిన మేనేజర్ 2,3 రోజులలో జంక్షన్ వాల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ తలారి చంద్ర శేఖర్, కాలనీ ప్రెసిడెంట్ లక్ష్మణ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతునేస్తం కార్యక్రమాన్ని తిలకించిన రైతులు



**కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 16):** రైతు నేస్తం ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి శాస్త్రవేత్తలతో రైతుల ముఖాముఖిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన కార్యక్రమాన్ని రైతులు తిలకించారు. సోమవారం మండలంలోని కందుకూరు, నేదునూరు,బేగంపేట్ రైతు వేదికల్లో వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన సందేశాన్ని శ్రద్ధగా విన్నారు. కార్యక్రమంలో తాహసీల్దార్ కె.గోపాల్, ఎంపీడీవో సరిత,మార్కెట్ చైర్మన్ కృష్ణ నాయక్,మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి,వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఎండీ అప్జల్ బేగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాల విష్ణువర్ధన్‌రెడ్డి, అండాకార్ సురేందర్, నాయకులు బొక్క సంజీవరెడ్డి, డిల్లీ శ్రీధర్, దయ్యాల శ్రీకాంత్, వ్యవసాయ అధికారులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యకు పరిష్కారమే లక్ష్యం: కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి

▶▶ 100 రోజుల ప్రణాళికలో భాగంగా నాగారం మున్సిపాలిటీలో అభివృద్ధి చర్యలు వేగవంతం

▶▶ సీసీ రోడ్ల ప్రారంభం, చెత్త నిర్వహణపై అవగాహన, నాలా శుభ్రత, బడి బాటపై ప్రచారం





బడి బాటపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కమీషనర్



నాలాలో పూడిక తీత తీస్తున్న దృశ్యం..

**కీసర,మేజర్ న్యూస్, (జూన్ 16):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా నాగారం మున్సిపాలిటీలో సోమవారం అనేక అభివృద్ధి కార్యక్రమా లు నిర్వహించబడ్డాయి. కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈస్ట్ గాంధీనగర్ కాలనీ మరియు శ్రీ సాయి కాలనీల్లో నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించబడ్డాయి. ఈ సందర్భంగా ఈస్ట్ గాంధీనగర్ కాలనీలో సాలీడ్ వేస్ట్ మెనేజ్మెంట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తడి, పొడి, హానికర చెత్తను వేరుగా వేసే విధానం గురించి ప్రజలకు వివరించబ డింది. వీధి కుక్కల నియంత్రణకు సంబంధించి (అనిమల్ బర్త్ కంట్రోల్) కార్యక్రమంపై సమాచారం అందించారు. చెత్త సేకరణలో పాల్గొనే ఆటో డ్రైవర్లకు చెత్త డబ్బాలు, గ్లౌజులు, యాప్రాన్‌లు పంపిణీ చేశారు. ఇప్పటి వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, రాంపల్లి పరిధిలోని సుచిత్ర కాలనీ సమీప నాలాలో పూడికల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. వరద ముప్పు నివారణకు ఇది ముఖ్యమైన చర్యగా అధికారులు తెలిపారు. ఇదే సందర్భంలో గోధుమకుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 'బడి బాట' కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల వంటి సదుపాయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించా రు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారికి సూచించారు. అనంతరం అన్ని వార్డుల వారీగా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజల సమస్యల పరిష్కారమే మనకు ప్రధాన లక్ష్యం. ప్రతిరోజూ కార్యాచరణ ప్రకారం ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలి," అని పేర్కొన్నారు. అధికారులు, బిల్ కలెక్టర్లు, వార్డు సిబ్బంది సమర్థవంతంగా ప్రజలకు సేవలందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సురేష్ రెడ్డి, పట్టణ ప్రణాళిక ఇంచార్జ్ అధికారి తిరుపతి రెడ్డి,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఘట్‌కేసర్ మండల ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా వేణుగోపాల్ గౌడ్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 16): ఉమ్మడి ఘట్‌కేసర్ మండలం ఎలక్ట్రానిక్ మీడియా కమిటిని సోమవారం ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా వేణుగోపాల్ గౌడ్ రెండవసారి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా వి6 భూపాల్, ప్రధాన కార్యదర్శిగా రాధాకృష్ణ స్టార్ 9 న్యూస్, సంయుక్త కార్యదర్శిగా బిగ్ టీవీ వెంకట్ రెడ్డి, కోశాధికారిగా సాక్షి టీవీ రవీందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎన్ టివి రామ్ చందర్, టీ న్యూస్ రాకేష్, హెచ్.ఎం.టీ.వి కరుణాకర్ గౌడ్, స్వతంత్ర టీవీ రాజు గౌడ్, జీ తెలుగు న్యూస్ జీవన్ గౌడ్, సలహాదారులుగా రాజ్ న్యూస్ సతీష్, 99 టీవీ వెంకట్ గౌడ్, అర్.టీవీ రమేష్, ముఖ్య సలహాదారులుగా ఐ న్యూస్ సంతోష్, కార్యవర్గ సభ్యులుగా కార్తీక్,సుందర్, సన్నీ,సుమన్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన వేణుగోపాల్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం, సమాజ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. అందరూ ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన స్టార్ 9 న్యూస్ రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిరక్షణ- జర్నలిస్టుల పై దాడులు అరికట్టేందుకు జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ఇళ్ల పట్టాల మంజూరు కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సీనియర్ జర్నలిస్టులు శాలువ పూలమాలతో సన్మానించి అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

కామునిపల్లిలో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు.

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 16):** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో విద్యార్థుల చేత సామూహిక అక్షరా భ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల ల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పద్మమ్మ, అనసూజ, స్థానిక నాయకులు కొమ్ము శ్రీనివాస్, గూండా బాలకృష్ణ, అంబాదాస్, బాను తదితరులు పాల్గొన్నారు.

**కామునిపల్లిలో...** మండల పరిధిలోని కామునిపల్లిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత అక్షరాలు దిద్దించారు.



కుల్కచర్లలో అక్షరాభ్యాసం చేయిస్తున్న నాయకులు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రయ్య, అంగన్వాడి టీచర్ పండరీభాయ్, పంచాయతీ కార్యదర్శి శైలజ, సూపర్వైజర్ యాదమ్మ, పాఠశాల చైర్మన్ కిష్టమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు అందించే

# సూచనలు రైతులు పాటించాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రైతులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 16):** రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారులు,శాస్త్రవేత్తలు అందించే సూచనలు,సేవలను సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. సోమవారం ప్రభుత్వం మరో 1,034 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కల్పించిన రైతు నేస్తం కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రం ప్రారంభించే కార్యక్రమాన్ని కుల్కచర్ల మండల పరిధిలోని కుస్మసముద్రం గ్రామ పంచాయతీలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరా స్వామి, ఎఈవో నిఖిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం...



**మోమిన్‌పెట్, మేజర్‌న్యూస్ (జూన్16):** రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానము ప్రారంభోత్సవ కార్యక్రమం భాగంగా సోమవారం మండల పరిధిలోని కేసారం ,మేకవనం పల్లి రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లొ జిల్లా అదన పు కలెక్టర్ సుధీర్ ప్రజా ప్రతినిధులు అధికారులు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను సంఘటితం చేసేందుకు శాస్త్రవేత్తలు అధికారులు రైతులకు సాగు మెలకువలు సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడం ద్వారా పంటల దిగుబడిని పెంచడం మరియు విత్తన స్వయం సంప్రదిని సాధించడం గురించి రైతులకు తగు సూచనలు సలహాలుఇచ్చారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్ రెడ్డి,తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో విజయలక్ష్మి,ఏ ఓ జయశంకర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్, ఏఈవోలు, నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 16): పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ యం. కృష్ణంరాజు అన్నారు. సోమవారం కొడంగల్ మండల పరిధిలోని పెద్ద నందిగామ గ్రామంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 31 మందికి ప్రొసిడింగ్ లు అందించారు. అనంతరం ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే పేదల సొంతింటి కల సాకారం అవుతుందన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగం చంద్రప్ప, మదరప్ప, ఎండీ.ఆరీఫ్, చెన్ బస్ కుమార్, భీమప్ప, వెంకటయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కాలనీలో సమస్య లేకుండా పనిచేస్తున్న కమిషనర్ ఆర్.జ్ఞానేశ్వర్

## పారిశుధ్య కార్మికుల ఆరోగ్యమే మహాభాగ్యం



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 16): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి కాలనీలో సమస్య లేకుండా పరిష్కరించాలని మీర్ పేట్ కమిషనర్ అన్నారు. నిరంతర ప్రక్రియలో పారిశుధ్య కార్మికుల ఆరోగ్యమే మహాభాగ్యమని పేర్కొన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంగళవారం 12వ డివిజన్ బృందావన్ కాలనీలో వర్షాకాలం ప్రారంభమైనందున రోడ్లపై వర్షం నీరు నిలవకుండా యు. జి డ్రైనేజ్ ల నుండి స్టీల్ గల్ఫర్ మిషన్ ద్వారా తొలగించామని తెలిపారు. అదేవిధంగా 40వ డివిజన్లో గల బస్తీ దావఖానలో పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యమే మహాభాగ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, కార్పొరేషన్ మేనేజర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్, ఎం నరసింహ, జూనియర్ అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఈ రాము, టౌన్ మిషిన్ కోఆర్డినేటర్ కె.లక్ష్మయ్య, వార్డ్ అధికారులు, పార్శిద్య జవాన్ రంజిత్, జీవన్, మహిళా రిసోర్స్ పర్సన్లు స్వయం సహాయక బృందం, కార్పొరేషన్ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగపరచుకోవాలి : తాసిల్దార్ సిహెచ్ లలిత




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 16): భూభారతి రికార్డ్స్ ఆఫ్ రైట్ ఇన్ ల్యాండ్ చట్టం 2025 లో భాగంగా రెవెన్యూ సదస్సును తహసిల్దార్ లలిత ఆధ్వర్యంలో మండలంలోని ఆకుతోట పెల్లి గ్రామంలోని రైతు వేదికలా సోమవారం నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి 53 దరఖాస్తులను స్వీకరించి నట్లు తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మర్? ట్రైనింగ్ ఇంచార్జ శైలజా మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ, ఏ ఈ ఓ భూదేవి,రెవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



కేశంపేట, మేజర్న్యూస్ (జూన్ 16): కేశంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగళ్ల రమేష్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ నాయకత్వంలో సోమవారం నాయకులు ఘనంగా నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి రమేష్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, నాయకులు శ్రావణ్రెడ్డి, ఆనంద్కుమార్, గిరియాదవ్, శ్రీధర్రెడ్డి, సురేష్రెడ్డి, రూప్లానాయక్, కరుణాకర్రెడ్డి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17న మహాధర్నాను విజయవంతం చేయాలి

**– సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. రామస్వామి**



చేవెళ్ల,మేజర్న్యూస్(జూన్ 16) : ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగిస్తున్న హత్యాకాండను వెంటనే ఆపాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. రామస్వామి అన్నారు. సోమవారం చేవెళ్లలో సీపీఐ పార్టీ మండల కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి అధ్యక్షతన మహాధర్నా గోడపత్రికను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపరేషన్ కగార్ 2024 నుండి మావోయిస్టులను పనిచేసే పేరిట ప్రారంభించిన యుద్ధం ఆదివాసులతో పాటు మావోస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలపై హత్యాకాండన సాగిస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలు జరుపాలన్నారు. మావోయిస్టుల హత్యాకాండను వెంటనే ఆపాలంటూ ఈనెల 17న ఇందిరపార్క్ ధర్నాచౌక్ వద్ద చేపట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. ప్రభులింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, ఎన్ఎఫ్డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, లలిత, శ్రీకాంత్, పెంటయ్య, నర్సింహులు, యాదమ్మ, రామయ్య తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ను వీక్షించిన అధికారులు రైతులు నాయకులు





ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 16) రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం సాయంత్రం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమాన్ని మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు వీడియో కాన్ఫరెన్స్ ను వీక్షించారు. పట్టణంలోని రైతు వేదిక, మండలంలోని, రా మునుంతల, ఆకుతోటపల్లి గ్రామాలలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. రైతు భరోసా – 2025–26 పథక ప్రారంభో త్సవ కార్యక్రమం ద్వారా రైతులకు పలు సూచనలు సలహాలు అందజేసినట్లు వారు చెప్పారు. రైతులకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారికి అందజేస్తున్న ఆర్థిక సహాయాలు తదితర విషయాలను క్షుణంగా ముఖ్యమంత్రి రైతు నేస్తం కార్యక్రమంలో వివరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ లలిత, ఎంపీడీవో కుసుమ మాధురి, వ్యవసాయ శాఖ ఏవో, ఏ ఈ ఓ లు,మార్కెట్ కమెటీ డైరెక్టర్ లు, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాగసప్తస్వరం 40వ వార్షికోత్సవం..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :డా. వీరపనేని పద్మ కే.సర్వమంగళ గౌ రి దా.శరత్ జ్యోత్స్నారాణి పీ.పద్మావతి డా. బి.విజయ భాస్కర్ డా.రమ్య. డా .జ్యోత్స్నా రావు లను సత్కరించారు.సంస్థ 40 వ వార్షికోత్సవం సందర్భంగా ఈ వేడుక జరిగింది.వివిధ సామాజిక అంశాలపై సన్మాన గ్రహీతలు ప్రసంగించారు.ఎమ్మెల్సీ ఎస్.వాణీదేవి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.వోలేటి పార్వతీశం శ్రీమణి సి.రామ కృష్ణ లు అతిధులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం త్యాగరాయ గానసభ లో జరిగింది.ఈ పండుగలో గాయని ఆమని పాడిన పా ట లు మధురంగా సాగాయి. కస్తూరి అలివేలు పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ చొరవతో ఏండ్ల నాటి విద్యుత్ సమస్య పరిష్కారం

**– ఎంఎల్ఏ, మాజీ జడ్పిటిసిలకు గ్రామస్తుల కృతజ్ఞతలు**



కేశంపేట, మేజర్న్యూస్ (జూన్ 16): కేశంపేట మండలం పాపిరెడ్డిగూడలో గత 25 ఏండ్లుగా నెలకొన్న 11 కెవి విద్యుత్ లైన్ సమస్యకు ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్ చొరవతో పరిష్కారం లభించింది. గ్రామంలోని నివాసగృహాలపై నుంచి 11కెవి విద్యుత్ లైన్ ఉండడంతో ఇండ్లల్లోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటూ ఎండ్ల తరబడి భయం, భయంగా కాలం వెళ్లదీశారు. విద్యుత్ లైన్ను తొలగించాలని గ్రామస్తులు గత పాలకులు, విద్యుత్శాఖ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేపపోయింది. గత కొన్ని రోజుల క్రితం గ్రామస్తులు మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్రెడ్డి సహకారంలో ఎంఎల్ఏను కలిసి సమస్యను తెలిపి పరిష్కారం చేయించాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్ ప్రమాదకరంగా మారిన విద్యుత్ లైన్ను వెంటనే మార్చాలని విద్యుత్శాఖ అధికారులను ఆదేశించారు. ఎంఎల్ఏ ఆదేశాలతో పనులు ప్రారంభించిన విద్యుత్శాఖ అధికారులు పనిని ముగింపు దశకు తీసుకువచ్చారు. దీర్ఘకాలంగా సమస్య ఎదుర్కొన్న ప్రజలు సమస్య పరిష్కారం కావడంతో ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్, మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో మాజీ సర్పంచ్ శివయ్య, మాజీ ఉపసర్పంచ్ సుందరయ్య, నాయకులు లక్ష్మీనారాయణ, చేవెళ్ల నర్సింలు, కుర్వగూడెం నర్సింలు, యాదయ్య, రాఘవేందర్, కుమ్మరి శేఖర్, పర్వతాలు, సుదర్శన్గౌడ్, దేవేందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహిళల ధర్నా



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 16):రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల రెవిన్యూ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా మండల సిపిఎం నాయకులు శేఖర్ యాదవ్ జిల్లా కార్యదర్శి సుమలత పాల్గొని గత ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు అయినా ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులు డబల్ బెడ్రూమ్ లు ఇవ్వలేదని పేర్కొన్నారు. రేషన్ కార్డులు పింఛన్లు గృహలక్ష్మి గృహజ్యోతి ఆరు గ్యారెంటీల పథకం ఇప్పటికీ అమలు కావడం లేదనీ,కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పేదలందరికీ డబల్ బెడ్ రూములు ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు. బాలాపూర్ మండల పరిధిలో వందల ఎకరాలు భూ కబ్జాలో ఉన్నాయని పేదలకు 60 గజాల స్థలం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు అనురాధ ఇందిర, మంగమ్మ, యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# "సైన్స్ మనిషి" కంచ కట్టయ్య యాది
## సభలో పాల్గొన్న తోటకూర వజ్రేశ్ యాదవ్




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్,16)**
వరంగల్ జిల్లా చెన్నారవుపేట మండల కేంద్రంలోని పాపయ్యపేట గ్రామంలో గుడ్ షెఫర్డ్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో జరిగిన "సైన్స్ మనిషి" కంచ కట్టయ్య యాది (దశదిన కర్మ) సభలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంచ కట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన భౌతికవిశ్వంపై పరిశోధనలు చేసి సమాజానికి ప్రత్యేకంగా సేవ చేసినవారిగా కంచ కట్టయ్యను వర్ణించారు. కంచ కట్టయ్య ప్రముఖ బహుజన మేధావి, కవి ప్రొఫెసర్ కంచ ఐలయ్య సోదరుడు కావడం గమనార్హం.
ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బి-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, దమ్మయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప రామరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా జీవీకే ఈఎంఆర్ఐ
### ఉద్యోగిలో సేవలకు గుర్తింపుగా రూ.5 లక్షల ఆర్థిక సహాయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 16):
జీవీకె ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ 104 ప్రాజెక్టులో హెల్త్ అడ్వైజరీ ఆఫీసర్‌గా పని చేసిన జి. శైలజ మోహన్ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని సంస్థ అందించింది. ఆమె ఈ ఏడాది ఏప్రిల్ 25న అనారోగ్య కారణాల వల్ల మృతిచెందింది.
ఈ నేపథ్యంలో సోమవారం సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యాలయం మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టేట్ హెడ్ బి. సుధాకర్, రాష్ట్ర మానవవనరుల విభాగం అధికారి బి. కిరణ్ కిషోర్ చెక్కును శైలజ మోహన్ కుటుంబ సభ్యులకు అందించారు.
ఉద్యోగుల్లో ఎవరు విధి నిర్వహణలో గానీ, అనారోగ్య కారణాల వల్ల గానీ మరణించిన సందర్భంలో వారి కుటుంబాలకు సంస్థ తరపున రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించబడుతుందని బి. కిరణ్ కిషోర్ తెలిపారు. ఈ మొత్తం ఉద్యోగి నామినీకి అందజేస్తామని పేర్కొన్నారు.సంస్థ అందించిన సానుభూతి తో శైలజ మోహన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


బాధిత కుటుంబానికి చెక్కును అందిస్తున్న జీవీకే సంస్థ యాజమాన్యం..

# కీసర దాయరలో బీజేపీలోకి పాత కార్యకర్తల ప్రవేశం

### పాపయ్య యాదవ్‌కు
### 192వ బూత్ అధ్యక్ష పదవి

**కీసర,మేజర్ న్యూస్, (జూన్ 16):**
భారతీయ జనతా పార్టీ కీసర మండల అధ్యక్షుడు కోల బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో కీసర దాయర ప్రాంతానికి చెందిన పలు పాత కార్యకర్తలు మళ్లీ బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రముఖ నేతలు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి భాజపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, రాగుల అశోక్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి నల్ల వెంకట్ రెడ్డి, పార్టీ నాయకుడు అబ్రబోయిన నాగరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాపయ్య యాదవ్‌ను 192వ బూత్‌కు అధ్యక్షుడిగా నియమించినట్లు మండల అధ్యక్షుడు బాల్ రాజు ప్రకటించారు. అలాగే, ఈరోజు బీజేపీలో చేరినవారు: కొండల్ రెడ్డి, శివరామకృష్ణ, శివకుమార్, సుధాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.



## నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు:కాంగ్రెస్ నేతలు


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్, తుంకి రమేష్,కాంగ్రెస్ నేతలు

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్ 16):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరి ను మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అంద జేస్తూ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధిలో తమ వంతు పాత్రలో పూర్తిస్థాయిలో సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, ఉద్దెమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేశ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేశ్, మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేశ్, రామిడి శశిధర్ రెడ్డి, నల్ల శిల్పా యాదగిరి, కొండ నరసింహ, వెంకట్ రెడ్డి, కీసరి భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జూన్ 16):**
గౌడవెల్లి గ్రామ పరిధిలోని కృషి హెూమ్స్ లో సోమవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు జగన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు దయానంద్ యాదవ్, నోముల శ్రీనివాస్ రెడ్డి, వంగ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా హజ్ కమిటీ మెంబర్
## ముజీబుద్దిన్ జన్మదిన వేడుకలు...


జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న అఫ్జల్ ఖాన్

శామీర్ పేట, మేజర్ న్యూస్(జూన్16):
రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబుద్దిన్ జన్మదిన వేడుకలు సోమవారం తూము కుంట పురపాలక సంఘం పరిధిలోని శామీర్ పేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు సందర్భంగా సీనియర్ ఉద్యమకారులు అఫ్జల్ ఖాన్ మాట్లాడుతూ..., రాజకీయంగా ఎంత ఎదిగిన ఒదిగిన ఉన్న నాయకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం చెంచు గిరిజనుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 16) రాష్ట్ర ప్రభుత్వం చెంచు ,గిరిజనుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నిచ్చి పెద్దపీట వేసి ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. సోమవారం మండలంలోని శంకర్ కొండ తండాలో గిరిజన భవన నిర్మాణానికి స్థానిక నాయకులు ,అధికారులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు అనంతరం మాట్లాడుతూ. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పీఎం జన్మన్ పథకం కింద 60 లక్షల రూపాయలతొ నిర్మిస్తున్న భవన నిర్మాణం ఈ ప్రాంత గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులు ,చెంచుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అదే విధంగా అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. శంకర్ కొండ తండా అభివృద్ధికి ప్రభుత్వపరంగా తోడ్పాటు అందించి అభివృద్ధి పరుస్తానని తెలిపారు. నిర్మాణ పనులను కాంట్రాక్టర్ త్వరగా ప్రారంభించి పనుల లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చెంచు యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంగ్లీ రాములు, నాయకులు, శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అనిత విజయ్, మల్లయ్య ,మార్కెట్ కమిటీ డైరెక్టర్? శ్రీశైలం, అంజన్ రెడ్డి,పర్వతాలు, బాబా ,కృష్ణ నాయక్ ,హరిలాల్, జెగురాం నాయక్, నరేష్ నాయక్, ఐటీడీఏ అధికారులు ఈ ఈ బాలు, డి ఈ సత్యానందం, ఏ ఈ నిత్యానందం, ఎంపీడీవో కుసుమ మాధురి, ఎస్సై వెంకటేష్ ,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత, శుభ్రత నిర్వహించిన యూత్ కాంగ్రెస్ నేతలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వైట్ టీ షర్ట్ మూమెంట్లో భాగంగా యూత్ కాంగ్రెస్ నేత అభిషేక్ రెడ్డి హిమాయత్ నగర్ డివిజన్లో స్వచ్ఛత, శుభ్రత నిర్వహించారు. ఈ మేరకు సోమవారం హిమాయత్ నగర్ వై జంక్షన్, ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ సమీపంలోని సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాల వద్ద స్వచ్ఛత ,శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే దంపతులను ఆయన యూత్ కాంగ్రెస్ ఇతర నేతలతో కలిసి పూలమాలతో అలంకరించారు. పార్టీ అధిష్టానం మేరకు మొదటివారం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత, శుభ్రతను నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## తెలంగాణ భవన్ కు తరలివెళ్లిన షాబాద్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు

### పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసిన పట్నం అవినాష్ రెడ్డి

షాబాద్ మేజర్ న్యూస్ ( జూన్ 16 ) :ఈ ఫార్ములా కేసులో ఏసీబీ విచారణకు హాజరైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మద్దతుగా షాబాద్ మండలం నుంచి మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నగరంలోని తెలంగాణ భవన్ కు తరలి వెళ్లారు. అనంతరం ఏసీబీ విచారణకు హాజరైన కేటీఆర్ ను పట్నం అవినాష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసుల పేరుతో ఎన్ని కుట్రలు చేసిన ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని అవినాష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్ రావు, పార్టీ నాయకులు తదితరులున్నారు.



## 18న 42% శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా మహాదీక్ష



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 18న స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ధర్నా చౌక్ లో బీసీ నేతలతో కలిసి మహా దీక్ష నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ప్రకటించారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఇతర బీసీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీ మేరకు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. అన్ని రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పిస్తామని చెప్పి 18 నెలలు పూర్తయిందని గుర్తు చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి చేతులు దులుపుకుంటే న్యాయం కాదని అన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బీసీ బిల్లును రాజ్యాంగ రక్షణ కల్పించేందుకు పాటుపడాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ బిల్లును రెండు రోజుల్లో పార్లమెంటులో చట్టం చేసిన కేంద్ర ప్రభుత్వానికి బీసీ బిల్లుకు రక్షణ కల్పించడానికి అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. కేంద్రాన్ని ఒప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సానిక సంస్థల ఎన్నికలు జరిపితే తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ,బీసీ జేఏసీ చైర్మన్ కోల జనార్ధన్, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్, అడ్వకేట్ జేఏసీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, ముదిరాజ్ జేఏసీ చైర్మన్ పి సుధాకర్, బోయ గోపి, ఉదయనేత, శివమ్మ ,పద్మ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు తడి చెత్త, పొడి చెత్తలపై అవగాహన కార్యక్రమం



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 16): డ్వాక్రా మహిళలకు తడి చెత్త, పొడి చెత్త ల వేరువేరు సేకరణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళిక భాగంగా కార్పొరేషన్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు డాక్టర్ మహిళలకు డ్వాక్రా భవనంలో కమిషనర్ సరస్వతి నేతృత్వంలో తడి చెత్త పొడి చెత్త ల వేరు వేరు సేకరణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా వీధి విక్రేతల సాధారణ ఆసక్తిగల సమూహం, కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటు గురించి వివరించారు. తదంతారం తడి చెత్త పొడి చెత్త వేరుచేసి స్వేచ్ఛ ఆటో కి ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ శ్యాంసుందర్, డి ఈ వెంకన్న, ఆర్ఓ వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్ నాగేశ్వరరావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వి. యాదగిరి, టీఎంసీ శంకర్,ఈ ఈ మౌనిక, వార్డ్ ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బంది, ఆర్ పి సిబ్బంది, ఎస్ హెచ్ జి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో కె.మృణాళిని దేవికి పీహెచ్డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయ వంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని మృణాళిని దేవి కోటగిరిని డాక్టరేట్ వరించింది. అల్జీమర్స్ వ్యాధి నివారణలో యాంటీ-యాంజియోజెనిక్ చర్యను ప్రేరేపించే ఫైటోకెమికల్ మాడ్యులేషన్ పై ఆమె అధ్యయనం చేసి,సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ మృణాళిని పరిశోధన ఆంజియోజెనిసిస్ తో ముడిపడి ఉన్న అయాన్ ఛానెల్ లను నిరోధించడంలో మొక్కల నుంచి ఉత్పన్నమైన ఫైటోకెమికల్స్ యొక్క చికిత్సా సామర్థ్యాన్ని అన్వేషించింది. ఇది అల్జీమర్స్ వ్యాధి పురోగతికి సంబంధించిన కీలక అంశం. ఆమె అధ్యయనం అయాన్ ఛానల్ బ్లాకర్లుగా పనిచేయడం ద్వారా యాంటీ-యాంజియోజెనిక్ లక్షణాలను ప్రదర్శించే మొక్కల సారాలలో నిర్దిష్ట సమ్మేళనాలను గుర్తించింది. ఈ పరిశోధనలు న్యూరోడీజెనరేటివ్ డిజార్డర్లకు, ముఖ్యంగా అల్జీమర్స్ వ్యాధికి లక్ష్యంగా, సైట్-నిర్దిష్ట చికిత్సల అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తాయి. భవిష్యత్తులో ఔషధ రూపకల్పన కోసం టెంప్లేట్లుగా పనిచేయడానికి రసాయనికంగా సవరించిన ఫైటోకెమికల్స్ సామర్థ్యాన్ని పరిశోధన నొక్కి చెబుతుంది. డాక్టర్ మృణాళిని సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు,సిబ్బంది పలువురు అభినందించి నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ మృణాళి ని విజయం,పరిశోధనా నైపుణ్యం, ఆవిష్కరణ, శాస్త్రీయ పురోగతి ద్వారా సామాజిక ప్రభావం పట్ల గీతం నిబద్ధతను నొక్కి చెబుతోందన్నారు.

## ముత్తూట్ ఉద్యోగి రివార్డుల కేసులో పోలీసులకు సహకరించని నిందితుడు

### దర్యాప్తుకు హాజరు కావాలని నిందితుడిని ఆదేశించిన హైకోర్టు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:ముత్తూట్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓగా సస్పెండ్ అయిన థామస్ పి. రాజన్, ముత్తూట్ ఫైనాన్స్లో దక్షిణ భారతదేశానికి బిజినెస్ పెర్ఫార్మెన్స్ విభాగం చీఫ్ జనరల్ మేనేజర్గా గతంలో పనిచేసిన రంజిత్ కుమార్ ,రామచంద్రన్ ఇద్దరూ ప్రస్తుతం కొనసాగుతున్న ముత్తూట్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ ఉద్యోగి రివార్డుల మోసం కేసులో, దర్యాప్తు అధికారి ముందు తదుపరి విచారణకు జూన్ నెలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు హాజరు కావాలని కేరళ హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్లు గతంలో జరిగిన విచారణలో ఏమాత్రం సహకరించలేదని, ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వలేదని, దానివల్ల వారి కస్టోడియల్ విచారణ తప్పనిసరి అవుతోందని ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలియజేయడంతో కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీచేసింది. ముత్తూట్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓగా సస్పెండ్ అయిన థామస్ పి. రాజన్, ముత్తూట్ ఫైనాన్స్లో దక్షిణ భారతదేశానికి బిజినెస్ పెర్ఫార్మెన్స్ విభాగం చీఫ్ జనరల్ మేనేజర్గా గతంలో పనిచేసిన రంజిత్ కుమార్ రామచంద్రన్ ఇద్దరినీ ఎర్నాకులం టౌన్ దక్షిణ పోలీసు స్టేషన్లో గతంలో ఏప్రిల్ 15, 16 తేదీలలో విచారించారు.అప్పుడు సహకరించక పోవడంతో కోర్టు ఈ ఆదేశాలిచ్చింది. ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి పూర్తి సొంత సబ్సిడరీ అయిన ముత్తూట్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో జరిగిన రూ. 11.92 కోట్ల అంతర్గత మోసం నేపథ్యంలో ఈ కేసు నమోదైంది. ఉద్యోగులకు ఇవ్వాల్సిన రివార్డుల మొత్తాన్ని దుర్వినియోగం చేసిన ఘటన 2023 ఏప్రిల్ నుంచి 2024 నవంబర్ వరకు చోటు చేసుకుంది.

## మాజీ ఎంపీ వి హనుమంతురావుకు జన్మదిన శుభాకాంక్షలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి హనుమంతరావు పుట్టినరోజు పురస్కరించుకొని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ శాలువతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో అధిష్టానానికి అత్యంత సన్నిహితుడుగా నడుచుకుంటున్న హనుమంతరావు తమ అందరికీ ఆత్మీయుడు అన్నారు. ఆయన రాజకీయ జీవితం నేటి యువతరానికి మార్గదర్శకమని చెప్పారు. బీసీ వర్గానికి చెందిన నేతగా కాంగ్రెస్ పార్టీలో అంచే లంచలుగా ఎదిగిన గొప్ప రాజకీయ నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, నాయకులు మహేష్, జాకీ, సందీప్, బిందియా ,అనూష ,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.